


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8



## వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం

**-మార్మోగిన గోవిందనామస్మరణం**

**సుండుపల్లె మేజర్ న్యూస్:** వేద పండితులు అర్చక స్వాముల మంత్రోచ్చారణలు మంగళ వాయిద్యాల భక్తుల గోవింద నామస్మరణల మధ్య శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాసుని కళ్యాణం సుండుపల్లెలో కన్నుల పండువగా జరిగింది. తిరుమల పాదయాత్ర లో భాగంగా ప్రతి ఏటా స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించడం మాలధారణ భక్తుల ఆనవాయితీ.ఇందులో భాగంగా సోమవారం సుండుపల్లెలోని శివాలయ ప్రాంగణంలో శ్రీనివాసుని కళ్యాణం వైభవంగా జరిగింది. సుండుపల్లె వినాయక నగర్‌కు చెందిన మేస్త్రి నంద్యాల వెంకటరమణ కుటుంబ సభ్యులు కళ్యాణన్ని జరిపించారు. సుందరంగా ఉత్సవ శోభను తలపించేవిదంగా ఏర్పాటు చేసిన పెళ్లి పందిళ్ల లోని కళ్యాణ వేదికపై శ్రీదేవి భూదేవి సమెతుడైన శ్రీనివాసునికి వేద పండితులు సాంప్రదాయ బద్దంగా జిలకర బెల్లం, కంకణ ధారణ, అమ్మవార్లకు మంగళ సూత్రాల ధారణ వంటి వాటితో కళ్యాణక్రతువు నిర్వహించారు. కళ్యాణం అధ్యంతం భక్తుల గోవింద నామ స్మరణలతో శివాలయ ప్రాంగానం మారు మ్రోగింది.కళ్యాణో త్సవానికి సుండుపల్లె మండల వాసులే కాకుండా పీలేరు, తిరుపతి, వీరబల్లే, సంబేపల్లె, రాయచోటి ప్రాంతాల వాసులు హాజరై కన్నుల విందుగా వీక్షించి తరించారు. ఇందులో భాగంగా హోమం నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణం లో భాగంగా సోమవారం ఉదయం పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వార్లకు అభిషేక పూజలు నిర్వహించారు. కళ్యాణంలో భాగంగా మహిళలచే అమ్మవారికి కుంకుమా ర్చన చేయించారు.శ్రీనివాసుని కళ్యా నానికి వచ్చిన భక్తులకు సుండుపల్లెకు చెందిన కొండారెడ్డి వెంకటేష్ కుటుం బసభ్యులు కమనీయమైన విందు భోజనం ఏర్పాటుచేశారు. వివిధ రకాల వంటలను చేయించి భక్తులకు వడ్డీంచారు.





## అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**రాజంపేట,మేజర్ న్యూస్:** అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో భారత జాతీయ గణిత దినోత్సవాన్ని మహానుభావ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ విద్యార్థుల మధ్య “అంకగణితం మరియు తార్కిక ఆలోచన పరీక్ష అనే గణనాత్మక పోటీని నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ గణిత నైపుణ్యాలను ప్రదర్శించారు.ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను విజేతలుగా ప్రకటించారు. మొదటి సంవత్సరం విద్యార్థిని జి. శ్రీ విద్య, రెండో సంవత్సరం విద్యార్థి ఎం. ఇంద్రసేన రెడ్డి,

మిగతా 2లో

## అన్నమయ్య జిల్లాలో ఏసీబీకి చిక్కిన అవినీతి చేప



**రాయచోటి,మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణంలోని వై జంక్షన్ శివాలయం వద్ద 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి అధికారులకు ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్ సత్యమూర్తి తో పాటు కారు డ్రైవర్ పట్టుబడ్డారు.గాలివీడు మండలంలోని యర్రయ్యగారి నాగేశ్వర అనే రైతు పొలంలో ట్రాన్స్ఫార్మర్, కరెంటు పోల్లు, వైన్లు మంజూరు చేస్తామని 15 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్ సత్యమూర్తి తో పాటు కారు డ్రైవర్ పట్టుబడ్డారు. ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్ సత్యమూర్తి తో పాటు కారు డ్రైవర్ ను అదుపులో తీసుకున్న ఏసిబి డిఎస్పి సీతారామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాజంపేట జిల్లా కేంద్రంగా భారీ ర్యాలీ

**-రైల్వేకోడూరులో జేఏసీ మద్దతుగా మాజీ ఎమ్మెల్యే సంఘీభావం**

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు జేఏసీ మద్దతుగా



రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రైల్వేకోడూరులో గత 9 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ దీక్షల్లో జేఏసీ నాయకులు, విద్యా రంగ నాయకులు పాల్గొంటూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం ఉదయం రైల్వేకోడూరు పట్టణంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణమంతా రాయచోటి వద్దు, రాజంపేట ముద్దు అనే నినాదాలతో మార్మోగి పోయింది.ఈ ఉద్యమానికి రైల్వేకోడూరు మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు దీక్ష కు సంఘీభావం తెలుపుతూ దీక్షా శిబిరానికి చేరుకుని రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నమయ్య జిల్లా

మిగతా 2లో

## ఊటుకూరులో రసాభాసగా సాగిన గ్రామసభ

**- ఊటుకూరు పంచాయతీ విభజనకు మొగ్గుచూపుని గ్రామ ప్రజలు**

**- సంతకాల సేకరణలో పంచాయతీ విభజన అవసరం లేదు అని తీర్మానం**

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్:** రాజపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీని రెండు గ్రామపంచాయతీలుగా విభజించుటకుగాను సోమవారం ఊటుకూరు గ్రామపంచాయతీ అధికారి ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభ రసాభాసగసాగింది. ఈ కార్యక్రమంలో ఊటుకూరు పంచాయతీని విభజించుటకుగాను పంచాయతీ అధికారులు గ్రామ ప్రజల నుండి సంతకాలు సేకరణ చేయగా అందులో విభజన అవసరం లేదు అనే దాని వైపు ప్రజలు మొగ్గుచూపి విభజనను మూకుమ్మడిగా తిరస్కరించారు. గ్రామ విభజనకు సమ్మతిస్తూ 203 సంతకాలు, గ్రామ విభజనను తిరస్కరిస్తూ 307 సంతకాలు ప్రజలు చేశారు. ఈ సంతకాల సేకరణ నివేదికలను డిఎల్‌పిఓ అధికారులకు పంపించి తదుపరి చర్యలు తీసుకుంటామని పంచాయతీ అధికారాలు తెలియజేశారు.





## మద్దిరేవుల ఈడిగపల్లిలో పైపులు ఏర్పాటు



**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మండలంలోని మద్దిరేవుల గ్రామం ఈడీగపల్లెలో సోమవారం నూతనంగా మోటర్ ను పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో బిగించడము జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ గ్రామంలో రెండు బోర్లు ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతున్నదని, ఒకబోరు నుంచి వచ్చే నీరు ఫ్లోరైడ్ సమస్య తలెత్తి త్రాగడానికి ఉపయోగకరంగా ఉన్నందున, గ్రామంలోని మంచినీటి కోసం మరొక బోర్ గతంలో పనిచేస్తూ ఉండెడిది ఆ బోరు చెడిపోవడం వల్ల అందులోని పైపులు తుప్పుపట్టి పాడవడంతో గ్రామస్తులు కోరిక మేరకు నూతనంగా కొత్త మోటరు, పైపులు, కేబుల్ వైరును ప్రస్తుతం అమర్చడం జరిగిందని సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ తెలిపారు. ఫ్లోరైడ్ వాటర్ సమస్య వల్ల తాగునీరు కొని త్రాగెడి వారమని ప్రస్తుతం మరో బోరు బిగించడం వల్ల తాగునీటి సమస్య తీరడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్యఈఓ పిఆర్డి ఉషారాణి పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మండలాన్ని కడుప లోనే కొనసాగించాలి

**-నరవక్కటి పల్లి టిడిపి మాజీ ఎంపిటిసి నరసింహ, మైనార్టీ అధ్యక్షుడు గపూర్ ఖాన్**



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** కడప కలెక్టరేట్ ఎదుట ఒంటిమిట్ట మండలాన్ని కడప డివిజన్ లోనే కొనసాగిచాలనికోరుతూ కలెక్టర్ ఎదుట బైటయించిన ఒంటిమిట్ట మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ వి. నరసింహులు, గ్రామ టీడీపీ కోఆర్డినేటర్ యం. రవిశంకర్, కార్యదర్శి బి. గోవిందు, పెద్ద సుబ్బయ్య పాల్గొన్నారు. గఫార్ మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల ప్రజల ఆకాంక్షను గౌరవించి, మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఒంటిమిట్ట మండలాన్ని కడప డివిజన్ లోనే కొన సాగించాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ నరసింహ మాట్లాడుతూ రాయచోటి కి వెళ్లాలంటే 2 బస్సులు మారాలి. సామాన్యులు ఎలా అవస్థలు పడతారో ప్రభత్వం గుర్తిచాలని, దయచేసి ఒంటిమిట్ట మండలాన్ని కడప డివిజన్లో కొన సాగేలా ప్రభుత్వం ప్రకటించాలని కోరారు.

## డిపిఓ రాధమ్మకి వినతి



**సుండుపల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా, రాజంపేట నియోజక వర్గం, టి.సుండుపల్లె మండలము, టి.సుండుపల్లె మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అగ్రహారం, యెటిగడ్డ రాచపల్లి, చెన్నంశెట్టిపల్లి, పెద్దబలిజపల్లె, గుట్టకాడ బలిజపల్లె, మల్లక్కగారిపల్లె, సామసానిగడ్డ హరిజన, గిరిజన వాడలు, రవింద్రనగర్, యల్లారెడ్డిగారిపల్లె యీ గ్రామాలన్నింటిలో సుమారు 2500 నుండి 3000 మంది ఓటర్లు కలరు. ఒక నూతన గ్రామ పంచాయతిగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామాల ప్రజలు.. డిపిఓ కు వినతిపత్రం అమలు చేసినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు

## ఎస్ వి ఆర్ట్స్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఇంటర్ స్కూల్ తైక్వాండో పోటీలు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో ఈ నెల 21 వ తేదీ న తిరుపతి ఎస్ వి ఆర్ట్స్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్ లొ ఇంటర్ స్కూల్ తైక్వాండో పోటీలు నిర్వహించారు ఇందులో రైల్వే కోడూరు లోని నారాయణ , విస్డం, విక్టరీ స్కూల్ స్ విద్యార్థులు యస్ కే స్పోర్ట్స్ అకాడమీ లొ శిక్షణ తీసుకుంటూ తమ ప్రతిభ చాటుకున్నరూ వారిలో జయ దేవ్,హేమేశ్వర్, మోనిష్, జయ దేవ్, సైపుల, నిశిత, పవన్, రోషన్ కుమార్ రెడ్డి, మనోజ్, సులేం, మస్తాన్, ప్రభాస్, శశాంక్, కార్తికేయ, మెగా హర్ష, శ్రావ్య, శశాంక్, చందన బంగారు పతకాలు మరియు సాయి రోసిత, యశో వర్ధన్ వెండి పతకాలు సాధించారు అని కోచ్ ఎస్ కె మౌలా వారిని అభినందించారు.




## ద్విచక్ర వాహనాదారులకు హెల్మెట్ తప్పనిసరి : ఎస్సై నరసింహుడు

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో సోమవారం ఎస్సై నరసింహుడు ద్విచక్ర వాహనదారులతో స్థానిక రైల్వే గేట్ నందు ద్విచక్ర వాహనదారులతో హెల్మెట్ ధరించి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి గమ్యస్థానానికి చేరుకోవాలని అన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా రోడ్డు ప్రమాదం నుంచి బయటపడవచ్చు అన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని హెల్మెట్ ధరించి వాహనంలో ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో



పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

## రాజంపేట జిల్లా కేంద్రంగా భారీ ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)ఏర్పాటు సమయంలో మొదట రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని తాము అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కోరినట్లు ఆయన గుర్తు చేశారు. అయితే ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండటంతో పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాల ప్రజలకు రాజంపేట దూరంగా ఉంటుందనే కారణంతో రాయచోటి మధ్యలో ఉంటుందని అప్పట్లో తమను ఒప్పించారని తెలిపారు. అయితే చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో మదనపల్లి ని, రాజంపేట ను జిల్లాలు చేస్తానని ప్రకటించడం జరిగింది. మదనపల్లి ని జిల్లాగా ప్రకటించడంతో ప్రస్తుతం మూడు సెగ్మెంట్లకే జిల్లా పరిమితం చేయడం వలన రైల్వేకోడూరు, రాజంపేట ప్రజలకు రాజంపేట జిల్లా కేంద్రం అయితే అన్ని విధాలుగా సౌకర్యవంతంగా ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా మానవతా దృక్పథంతో పరిశీలించి రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.జేఏసీ నాయకులకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్న కొరముట్ల శ్రీనివాసులు మంగళవారం జరగబోయే బందుకు పూర్తిస్థాయి మద్దతు ప్రకటించారు. ప్రజలంతా పెద్ద ఎత్తున బంద్‌లో పాల్గొని రాజంపేట జిల్లా కేంద్రం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రేపటి మన పిల్లలకు అన్ని విధాల సౌలభ్యంగా ఉండేందుకు ఈనాడే మనము గట్టిగా పోరాడి సాధించుకుందామని తెలిపారు. అవసరమైతే కూటమి ప్రభుత్వంలోని శాసనసభ్యులు కూడా రాజీనామాలు చేసి అయినా రాజంపేటను జిల్లా కేంద్రంగా సాధించుకోవాలని ఆయన సూచించారు. గతంలో ప్రత్యేక హొదా కోసం తాము మూడుసార్లు రాజీనామాలు చేసినా వాటిని స్వీకరించలేదని గుర్తు చేస్తూ, ఉద్యమాల ద్వారానే ప్రజల హక్కులు సాధ్యమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

## తాగునీటి ట్యాంకు లీకేజీలను అరికట్టాలని కలెక్టర్ వినతి

**సుండుపల్లె మేజర్ న్యూస్:** తాగునీటి ట్యాంక్ నీటి లీకేజీలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ నితీష్ కుమార్ కు వినతిపత్రం అందజేసినట్లు అందజేసినట్లు జిల్లా ఆదర్శ రైతు అమ్రూ నాయక్ తెలిపారు నాయక్ సోమవారం ప్రజా వేదికలో పరికబండబిడికి లో ఉన్నటువంటి తాగునీటి ట్యాంకు నందు నీళ్ల లీకేజీ ఎక్కువ కావడం వల్ల ప్రజలకు సరిగా నీళ్లు అందట్లేదని వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలో తాగునీటి మోటర్ కాలిపోయి నాలుగు సంవత్సరాలు అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన వారు కూడా పట్టించుకోవడంలేదని తెలిపారు. అలాగే గిరిజన గ్రామంలో సిమెంట్ రోడ్లు లేవని దీంతో ఇబ్బందులు పడుతున్నామని సిమెంట్ రోడ్డులో మంజూరు చేయాలని ఆయన



వినతిపత్రంలో పేర్కొన్నారు.



## జిల్లా టిడిపి అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**ములకలచెరువు,మేజర్ న్యూస్:**తెలుగుదేశం పార్టీ జిల్లా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబును తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం రాయచోటి జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్ర టిడిపి అధిష్టానం అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా సుగువాసి ప్రసాద్ బాబును ఎంపిక చేసింది. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు సువాగవాసి ప్రసాద్ బాబును దుశలవ కప్పి పూలమాలవేసి సన్మానించారు. త్వరలో తంబళ్లపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని, అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రతాప్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి తిరుపాల్, పిటీఎం మండల అధ్యక్షులు రామచంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు నాయి బ్రాహ్మణ సాధికార జిల్లా కన్వీనర్ చింతకుంట్ల కేశవులు, గాండ్ల పెదరెడ్డప్ప, ఇమ్రాన్, మహేష్, బాలయ్య పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)మరియు కె. యూసఫ్ బాషా అత్యుత్తమ ప్రతిభతో నిలిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా అన్నమాచార్య విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా. ఈ.సాయిబాబా రెడ్డి మరియు అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శ్రీ సి. యల్లా రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. ఎల్. పద్మావతి శ్రీనివాస రామానుజన్ జీవితం మరియు ఆయన గణిత శాస్త్రానికి చేసిన అమూల్యమైన సేవలను వివరించారు. స్వయంగా శాస్త్రీయ విద్యాభ్యాసం లేకపోయినా, ప్రపంచ గణిత రంగాన్ని తన ఆవిష్కరణలతో ఆశ్చర్యపరిచిన రామానుజన్ యువతకు ఆదర్శమని ఆమె పేర్కొన్నారు. గణితంపై ఆసక్తి, నిరంతర సాధన మరియు ఆలోచనా లోతు ఉంటే అసాధ్యాలను సైతం సాధించవచ్చని ఆమె సందేశమిచ్చారు. ఈ కార్యక్రమానికి డా. ఎల్. పద్మావతి సమన్వయకర్తగా వ్యవహరించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## జిల్లా యూటీఎఫ్ కార్యదర్శిగా పురం వెంకటరమణ నియామకం

**- శుభాకాంక్షలు తెలిపిన పలువురు ఉపాధ్యాయులు**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పీలేరు పట్టణంలో ఆదివారం జరిగిన యుటిఎఫ్ జిల్లా మహాసభలలో మదనపల్లి జిల్లా కార్యదర్శిగా పురం వెంకటరమణని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వీరు గతంలో అన్నమయ్య జిల్లాలో జిల్లా కార్యదర్శిగా,మదనపల్లి పట్టణ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శిగాపట్టణ అధ్యక్షుడిగా,మదనపల్లి జేఏసీ కో–ఛైర్మనుగా ఉద్యోగ ఉపాధ్యాయుల కార్మికుల ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మదనపల్లె జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల ఆనందంగా ఉందన్నారు.ఉపాధ్యాయ సమస్యలపై యూటీఎఫ్ రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు.జిల్లాలో యుటిఎఫ్ ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో మదనపల్లి డివిజన్ యుటీఎఫ్ కన్వీనర్ సుధాకర్,పట్టణ అధ్యక్షులు హసన్ బాషా,ప్రధాన కార్యదర్శి గజేంద్ర,బెల్లం సుధాకర్ నాయకులు బాణుమూర్తి మునిరాజా పయని,అంజప్ప,జులాన్ బాష,వెంకటేశ్వర రెడ్డి,వేణు,కుమార్ బాబు తదితరులు పురం వెంకటరమణకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యూష హైస్కూల్లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలు



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా పుల్లంపేట శ్రీ ప్రత్యూష హై స్కూల్ నందు జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గణిత బోధనోపకరణాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగినది మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కాన్సలేషన్ ప్రైసెస్ ఇవ్వడం జరిగినది . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టివి రాజశేఖర్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ గంజి సుబ్బ నరసింహులు, ప్రైమరీ ఇంచార్జ్ వాకచర్ల రవీంద్రబాబు, ప్రీ – ప్రైమరీ ఇంచార్జ్ నూకల రాధ మరియు ఉపాధ్యాయులు మహబూబ్బి, నిలవేణి, సురేష్, నాగలక్ష్మి, నందిని, ప్రసన్న, సరళమ్మ, వాసుదేవరాజు, అబ్దుల్ రహిమాన్, బొడిచర్ల కృష్ణ, రెడ్డమ్మ, దివ్య, రజిని, శ్రావణి మొదలగు వారు పాల్గొన్నారు.

## గణితంలో అపర మేధావి శ్రీనివాస రామానుజన్

**- మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ వెల్లడి**




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ఎంఈఓ రెడ్డి శేఖర్ సూచనలతో స్థానిక ఆదర్శ పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నాయక్ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భం గా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, మ్యాథమెటిక్స్, ఎగ్జిబిషన్ పోటీ పరీక్షలు నిర్వహించారు.ఇందులో గెలుపొందిన విద్యార్థులకు ఇన్చార్జి ప్రిన్సిపాల్ శీను నాయక్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస్ రామానుజన్ గురించి ఎంఈఓ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మనం ఏటా డిసెంబర్ 22వ తేదీన జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు.రామానుజన్ గణిత శాస్త్రంలో అనేక సిద్ధాంతాలు సూత్రాలు అందించారు.ఆయన రాసిన మేజిక్ స్క్వేర్స్,బెర్నౌలీ నెంబర్స్,నిశ్చిత సమీకరణాలు కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్ చాలా ప్రసిద్ధి అని వర్ణించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు నాగసాయి,లీల,కనుమయి,పద్మావతి, సురేంద్ర,రామకృష్ణ,కేశవులు,హనుమంత్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




# భూసమస్యల నుంచి ఆక్రమిత దారులను నిలువరించేనా?

**-టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ద్వారా భూ సమస్యలు తొలుగేనా?**

**-అంటున్న నియోజకవర్గంలో గుసగుసలు.**





**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి పరిష్కార మార్గాలు చూపేందుకు భూ ఆక్రమిత దారులనుండీ అభాగ్యులకు రక్షణ కల్పించే విధంగా సంబంధిత అధికారులు ద్వారా కాపాడేందుకే ప్రయత్నిస్తున్నారు.ముక్కా రూపా నంద రెడ్డి రైల్వే కోడూరు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ప్రజల్లో ఒక నమ్మకం ఏర్పడిందని కొంతమంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఆయన ఎక్కడ, ఎప్పుడూ లేనివిధంగా ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా పుల్లంపేట మండలంలోని అనంతయ్య గారి పల్లి గ్రామ రెవెన్యూ పొలమునందు 450/1నుండి 450/10 కొన్ని సర్వే నెంబర్లలో ఆక్రమణ గురైందని స్థానికుల సమాచారం. గత ప్రభుత్వంలో గత ఎమ్మార్వో ఆ పొలంలో పరిశీలించగా కొన్ని సర్వే నెంబర్లు లో అవకతవకలు జరిగినట్లు అప్పుడు ఉన్న రెవెన్యూ అధికారులు తెలిపినట్లు స్థానికులు తెలిపారు.450/10లో ఉన్న హక్కు దారులు చదును చేసే సందరరేలో ఆక్రమిత దారుడు అడ్డు తగిలి, అనుచరులతో గొడవ చేసేందుకు ప్రయత్నించారని ఆ కుటుంబీకులు తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు ఇప్పుడు జరగకూడదనే ఉద్దేశంతో రైల్వే కోడూరు ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్లో 19 వతేదీ శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న ఆక్రమిత దారుడుపై అర్జీ ఇచ్చారు.ఆ పొలం అనంతయ్య గారిపల్లి రెవెన్యూ పొలంలో ఉన్న 450/10, లో నార్ల బాస్కరయ్య పేరుతో ఉన్న 98 సెంట్లు ఆక్రమించాలని ఉద్దేశంతో, పక్కపొలం అతను అనుచరులతో దాడికి ప్రయత్నించారు. ఆ ప్రక్కన ఉన్న ఆక్రమిత దారుడు ఇది కూడా నాదేనని పుల్లంపేట తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఒక ముదాం సహాయంతో పొలమును ఆక్రమించి రాత్రికి రాత్రి ఫెన్సింగ్ వేసినట్లు స్థానికులు సమాచారం అందించారు.ఈ క్రమంలో రైల్వే కోడూరులో ముక్కా రూపనందరెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్లో 19 తేదీ అర్జీని సమర్పించారు.ఈ సందరరేగా కుటుంబీకులు మా పొలం కాపాడాలని అర్జీ రూపంలో ముక్కారూపానంద రెడ్డికి వినతి పత్రం అందించారు.

## రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న వెల్ విషర్స్ గిరీష్

**- అభినందనలు తెలిపిన పట్టణ ప్రముఖులు**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 44వ రాష్ట్ర మహాసభలు ఈ నెల19,20,21వ తేదీలలో ఒంగోలులో ఘనంగా నిర్వహించారు.21వ తేదీన నిర్వహించిన ముగింపు సభలో ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎబివిపి అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన స్వర్గీయ జనమంచి గౌరీ శంకర్ జ్ఞాపకార్థం ప్రతి ఏటా రాష్ట్ర సభల్లో సేవాకార్యక్రమాలలో విశేష ప్రతిభ కనపరచిన యువతకి జనమంచి గౌరీశంకర్ యువపురస్కార్ పేరుతో అవార్డు అందజేస్తున్నారు.ఈ ఏడాది ఈ అవార్డుకి మదనపల్లెకి చెందిన వెల్ విషర్స్ సేవా సంస్థ నిర్వాహకులు గిరీష్ నల్లగుట్లని ఎంపిక చేశారు.21 తేదీన నిర్వహించిన ఎబివిపి రాష్ట్ర మహాసభల ముగింపు కార్యక్రమంలో ఈ అవార్డుని ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు చేతుల మీదుగా గిరీష్ నల్లగుట్ల అందుకున్నారు. ఈ సందర్భంగా గిరీష్ మాట్లాడుతూ సామాన్య ఆటో డ్రైవర్ కొడుకు అయిన నేను ఒక రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు పొందగలిగానంటే అది ముమ్మాటికి వెల్ విషర్స్ సభ్యుల,రక్తదాతల, దాతల సమిష్టి కృషి అని,పదనాలుగు సంవత్సరాలుగా ఎటువంటి స్వార్థం లేకుండ సేవాకార్యక్రమాలలో పాల్గొంటున్న సభ్యుల వల్లే ఈ అవార్డు లభించిందని,వారందరికీ ఈ అవార్డుని అంకితమిస్తున్నానని తెలిపారు.అవార్డులో భాగంగా ప్రశంసా పత్రం,జ్ఞాపిక,యాభై వేల రూపాయలు నగదు బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా అవార్డుకి ఎంపిక చేసిన కమిటికి,ఎబివిపి సభ్యులకు,హరిబాబుకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్ విషర్స్ సభ్యులు గిరీష్,అరుణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు,గిరీష్ అధ్యాపకులుగా పనిచేస్తున్న నారాయణ కళాశాల సిబ్బంది అవార్డు గ్రహీతకి అభినందనలు తెలియజేశారు.

## పేదలకు వ్యవసాయ భూములను పంపిణీ చేయాలి

**- విబిజి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన విబిజి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం.జి నేరేగా) స్థానంలో మోడీ సర్కార్ కొత్తగా తీసుకొచ్చిన వి బి – జి రాం జి 2025 (వికసిత్ భారత్–గ్యారెంటీ రోజ్ గార్ అండ్ ఆజివికా మిషన్ ( గ్రామీణ) బిల్లును సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ జాతీయ నాయకత్వం దేశవ్యాప్త ఆందోళనకు పిలుపు నిచ్చిన క్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్య దర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి



నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం విబిజి రామ్ జి చట్టాన్ని తీసుకురావటం దుర్మార్గమన్నారు.ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్మునిపై విద్వేషం వెళ్లగక్కుతుందన్నారు.మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు.ఇది భారత లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు.ఈ చర్యను బిజెపి అప్రజాస్వామిక పాలనకు పరాకాష్టగా పేర్కొనవచ్చునన్నారు. వర్షాభావంతో కరువు కోరల్లో చిక్కుకున్న రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. మన రాష్ట్రాలు సుమారు రూ.4 వేల కోట్ల భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు.60 రోజులపాటు ఉపాధి పనులపై నిషేధం రాష్ట్రాలపై భారం వేయడంతో ఉపాధి పని రోజులు తగ్గిపోతాయన్నారు. సిపిఎం నాయకులు హరిశర్మ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు,శేఖర్, నారాయణ, రమణ పాల్గొన్నారు.

# గణితంలో అపర మేధావి శ్రీనివాస రామానుజన్

## – మిట్స్ వర్శిటీలో ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు గణిత శాస్త్ర విభాగము వారు ఆదర్శనీయుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,డీన్-అకాడెమిక్స్ డాక్టర్ రామ కె.కొమరగిరి మరియు మ్యాథమెటిక్స్ విభాగాధిపతి డాక్టర్ పి.రమేష్ రెడ్డి చిత్రపటానికి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలు మరువలేనివన్నారు. గణితశాస్త్ర పితామహుడిగా పేరు తెచ్చుకున్న ఆయన బాటలో ప్రతి ఒక్కరు పయనించాల న్నారు. గణితం సైన్స్ అండ్ టెక్నాలజీకి మూలస్తంభ మని,మానవ నాగరికత పురోగతికి కూడా గణితం కొంతవరకు కారణమని చెప్పొచ్చునన్నారు. న్యూమ రాలజీ వంటి అనేక ఆధునిక ఉపన్యాసాలు గణిత శాస్త్రంలో కూడా ఉన్నాయి.ఈ ఘనత శ్రీనివాస రామానుజన్‌కే చెందుతుందన్నారు.డిసెంబర్ 22న ఆయన జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా ప్రతి ఒక్కరు జరుపుకుంటారని, ఆర్యభట్ట, మహా వీర,బ్రహ్మగుప్త,భాస్కర 2,శ్రీనివాస రామానుజన్ వంటివారు గణితశాస్త్రంలో చేసిన పరిశోధనలు అపారం,అమోఘమన్నారు.అత్యంత చిన్న వయ సులోనే గణిత శాస్త్రంలో తనకున్న పట్టును చాటు కున్న రామానుజన్ మ్యాథ్య్ జీనియస్ (మాథ్స్ జీనియస్)గా చరిత్రలో నిలిచిపోయారన్నారు.ఆయన జీవితం ఆధారంగా (ద మ్యాన్ హూ నో ఇన్ఫినిటీ) పేరుతో సినిమా కూడా వచ్చిందన్నారు.విద్యార్థులు గణిత శాస్త్రంపై పట్టు సాధించాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహు మతులను అందజేశారు.ఈ కార్యకమంలో అధ్యా పకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## – అన్నమయ్య జిల్లా మెప్మా పిడి

**రాజంపేట, మేజర్ న్యూస్:** మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీదేవి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆరోగ్యానికి సఖి సురక్ష రక్షణ కవచం అన్నారు. ప్రధానంగా మహిళల్లో పెరుగుతున్న బ్రెస్ట్ క్యాన్సర్, రక్తహీనత, థైరాయిడ్, షుగర్ వంటి వ్యాధులను వివరించేందుకు సీఎం చంద్రబాబు ఎంతో ప్రతి ష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నా మ న్నారు. ఇప్పటికే మదనపల్లిలో కూడా మహి ళలకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మహి ళలు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ అనుసంధానంతో రిజిస్ట్రేషన్ చేసి రక్త పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వారి నమూనాలను ల్యాబ్ కు పంపిస్తామన్నారు. రిపోర్టు రాగానే వారికి సమా చారం అందజేసి ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యుల సూచన మేరకు సూచనలు సలహాలు అంది స్తామన్నారు. సఖి సురక్ష



ద్వారా అన్ని రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో డి. జి. వి. గోపి నాథ్, టిడిపి పట్టణ అధ్యక్షులు డి ఆర్ ఎల్ మనీ, చంద్రమౌళి, సిటీ మిషన్ మేనేజర్లు అయ్యవారయ్య, గోపీనాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంగా ప్రకటించాలి : భవన నిర్మాణ కార్మికులు నిరసన ర్యాలీ




**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్;** అన్నమయ్య జిల్లా రాజంపేట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాజంపేట అన్నమయ్య జిల్లా కేంద్రంగా కూటమి ప్రభుత్వం ప్రకటించాలని కార్మికులు తాపీ మేస్త్రి లో మహా ర్యాలీ నిర్వహి ంచారు ఈ ర్యాలీలో దేవతామూర్తుల వేషాలు కూడా ఏర్పాటు చేశారు ఇందులో శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి అలాగే అన్నమయ్య వినాయక స్వామి వేషాలు గురించి ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర నుంచి కార్మికులు ర్యాలీ నిర్వహించారు చారిత్రాత్మకం గల రాజంపేట ను వెంటనే జిల్లా కేంద్రం చేయాలని అలాగే అన్ని వసతులు కలిగిన రాయచోటి కోడూరు కు మధ్యలో రాజంపేటఉన్నందునజిల్లాకేంద్రంగా ప్రకటించాలని కోరుతూ ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర నుంచి పాత బస్టాండ్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వ హించి కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు ఇం దులో జిల్లా అధ్యక్షుడు గాలి చంద్రయ్య మహమ్మద్ హుస్సేన్ స .నరసింహ పగిడి సుబ్బరాయుడు దొంతం వెంకటసుబ్బయ్య పరమయ సుబ్రహ్మణ్యం విడగొట్టు రమణ బి వెంకట స్వామి రాజు మల్లికార్జున రంగస్వామి కేశవ నన్నేసాహెబ్ జరపటి వెంకటేష్ గణేష్ రమేష్ సురేష్ జమాల్ భాష భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అని జేఏసీ నాయకులు తెలియజేశారు.



# మాజీ ముఖ్యమంత్రిపై ఉప్పొంగిన అభిమానం

## – చిప్పిలిలో అంగరంగ వైభవంగా జగనన్న జన్మదిన వేడుకల– హాజరైన నిస్సార్ అహ్మద్,అనూషా రెడ్డి,పార్టీ శ్రేణులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై అభిమానం ఉప్పొంగింది.ఆదివారం రాత్రి చిప్పిలి వైసిపి నాయ కుల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,పరిశీలకులు అనూషా రెడ్డి,బీసీ కమిషన్ మెంబర్ జన్నే శేషాచలపతి నాయుడు, శ్రీనాథ్ రెడ్డి,కనుగొండ మద్దిరెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,శరత్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి,మిలటరీ మల్లికార్జున రెడ్డి,నరసింహారెడ్డి,ఓబుల్ రెడ్డి,బయ్యారెడ్డి,అక్కుల్ రెడ్డి,బీరంగి రేవతి తదితరులు హాజరయ్యారు. ఇం దులో భాగంగా పెద్దఎత్తున బాణసంచా పేల్చి,కేక్ కట్ చేసి,తమ అభిమాన జనహృదయనేతకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పార్టీ కార్య కర్తలకు ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ ప్రజల శ్రేయస్సు కోసం నిర్విరా మంగా పని చేస్తున్న నాయకుడన్నారు.గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ వ్యవస్థలను ప్రవే శపెట్టి పాలనలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. అంతేకాకుండా నవరత్నాలు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలు గులు నింపారని కొనియాడారు.అధికారం ఉన్నా లేకున్నా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,2029లో మరోసారి ఆయను ముఖ్య మంత్రిగా చూడాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో చిన్న నాగరాజు,జీవన్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,మల్ రెడ్డి,నరసింహులు నాయు డు ,చెన్నకృష్ణ, శ్రీనివాసులు రెడ్డి,మోహన్ రెడ్డి, భూపతి, శివయ్య,ఖాదర్ బాషా,రమణ, పల్లవి, నీరజ,కళ్యాణి,మమత,రాధ,నాగమణి,నాగిరెడ్డి అమరావతి, శీనా,నాగరాజ, వెంకట రమణారెడ్డి, ఆనందరెడ్డి,కృష్ణా నాయక్,శషాంక్ రెడ్డి,రవణమ్మ, అరుణ,రమేష్,శ్రీజ,జగన్నాథ్ రెడ్డి మరియు చిప్పిలి వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు

## శాంతి మూర్తిగా దర్శనమిచ్చిన భద్రకాళి





**చిట్వేలి, మేజర్‌న్యూస్;** మండల కేంద్రంలోని పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి, ఆలయంలో సోమవారం, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం భస్మాభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ప్రత్యేకంగా స్వామి అమ్మవార్ల కంకర్యాలలో ఆలయ ప్రధాన అర్చకులు మృత్యుంజయ, నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాల వినియోగాన్ని అందజేశారు.

# శ్రీ నిత్య పూజ స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**సిద్ధవటం, మేజర్‌న్యూస్ :** మండలంలోని వంతాటి పల్లె గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర ఆలయ హుండీ లెక్కింపు సోమవారం చేపట్టారు ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ నవంబర్ నెల 17 నుండి డిసెంబర్ 22 వరకు స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలు సోమవారంలెక్కింపు చేపట్ట గా47,543రూ ఆదాయం వచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జింగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, రాజంపేట ఇన్స్పెక్టర్ జనార్ధన్ అర్చకులు, సుబ్రహ్మణ్యం శర్మ ఆలయసిబ్బంది,చంద్ర, వంతాటిపల్లి గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు

**రాజంపేట, మేజర్ న్యూస్:** విద్యార్థులకు అతిథి భోజనాన్ని నందలూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సోమవారం అరవపల్లి క్రీడామైదానంలోని మండల ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ జం బు సూర్యనారాయణ తల్లి తండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థినీ విద్యార్థులకు అతిథి భోజనాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి నాణ్యమైన కలర్ రైస్ చికెన్ అరటిపండు స్వీట్ భోజనాన్ని అందించడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు వరలక్ష్మి సుండుపల్లి వెంకటరమణ .జంబు రవీంద్రబాబు జంబు సుదర్శన్ జంబు నవీన్ జైస్ రంజన్. పండు నాని ఉమాది శివకుమార్ శివ నరసింహులు మారే శివ బాలాజీ సుధాకర్ బాబు పాల్గొన్నారు.



# అద్దెకు ఉన్న వారికి తృటిలో తప్పిన ప్రమాదం

### – కుప్ప కూడిన సన్ సైడ్ బండ



**చిట్వేల్,మేజర్‌న్యూస్;** చిట్వేలి మండల కేంద్రం లో ప్రధాన రహదారి పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఓ పాతా ఇల్లు ను అద్దెకు తీసుకొని ఉదయం సమయంలో దోస, ఇడ్లీ, వడ, వంటి వాటిని చేసుకొని చిన్న వ్యాపారం చేసుకునే కుటుంబం రోజు మాదిరిగానే ఇంటి ముందు ఉన్న రేకుల కింద అన్ని చేసుకునేందుకు సిద్ధం చేసుకుంటున్నాడు ఆ ఇంటిలో ఉన్న అతను భార్య ఇంటి లోపల ఉంది. ఉన్నట్టుండి ఒకే శబ్దం ఏమి జరిగిందో ఎవరికి అంతుపట్టలేదు. ఆ ఇంటి ముందు భాగాన ఉన్న సన్ సైడ్ బండ రేకులపై కూలడంతో ముందు భాగాన వేసుకున్న రేకులు కూడా ఉన్నట్టుండి కుప్పకూలే ఆ కిందనే ఉన్న అతను తృటిలో తప్పించుకున్నా డు హటావుటిన ప్రధాన రహదారిపై వెళ్లే ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాల వారు అక్కడికి చేరుకొని ఏమైనా జరిగిందేమో అని ఆరా తీశారు. అతనికిఏమీ జరగకపోవడంతో హమ్మయ్య ఎవరికీ ఏం కాలేదని ఊపిరి పీల్చుకున్నారు. అది జరిగిన ఇల్లు సుమారు 60 70 సంవత్సరాల క్రితం కట్టిన ఇల్లుగాస్థానికులుచెబుతున్నారు.ఇటు మధ్య కురిసిన వర్షాలకు పూర్తిస్థాయిలో నాని ఈ దుస్థితి ఏర్పడిందని కూల దానికి కారణం పాత భవనం కనుక ఇలాజరిగిందనిచుట్టుపక్కప్రాంతాల వారు అన్నారు.ఏమి చేయలేక అద్దెకు ఉన్న అతను తన భార్య, పడిపోయినవాటినితీసేందుకు మొదలు పెట్టారు. ఇలాంటిఇండ్లపైజర జాగ్రత్త అంటున్నారు ప్రజలు.

# పీటర్ రాక్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### – ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రజలు జీవించాలని సందేశం – గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ బోనాసి జాన్ బాబు పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం,బాలాజీ నగర్ పీటర్ రాక్ చర్చి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం జరిగిందని గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ బోనాసి జాన్ బాబు తెలిపారు.ఇందులో భాగంగా క్రిస్మస్ పండుగను పురస్క రించుకొని పేదలకు బట్టలు పంపిణీ చేయడం,పాస్టర్లకు శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.అదే విధంగా గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ బోనాసి జాన్ బాబు దంపతులనుశాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ అనేది క్రిస్మస్ పండగకు ముందుగా నిర్వహించుకునే ముందస్తు వేడుకఅన్నారు.ఇందులోప్రజలతోపాటు ఇతరులతో కలిసి సంతోషాన్ని పంచుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు.డిసెంబర్ 25వ తేదీన క్రైస్తవులు ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగను గొప్పగా, సంతోషంగా జరుపు కుంటారన్నారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు దయ, కరుణ కలిగి జీవించాలని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ దివాకర్,పాస్టర్ మన్నె,పాస్టర్ పోలయ్య,పాస్టర్ శ్యామేలు,సిస్టర్ నిర్మల,శోభ, శ్యామల,ప్రమీల పలువురు క్రైస్తవులు పాల్గొన్నారు.

# సియం సహాయనిధి పేద ప్రజల వైద్యానికి భరోసా

### – టిడిపి సీనియర్ నాయకుడు కే.సుకుమార్ బాబు వెల్లడి – లబ్ధిదారు ఆంజమ్మకు రూ.లక్ష చెక్కు అందజేత



**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల వైద్యానికి భరోసా అని తెలుగుదేశం సీనియర్ నాయకులు,విశ్రాంత డిఎస్పి కే.సుకుమార్ బాబు పేర్కొన్నారు. సోమవారంపుంగనూరుకుచెందినశునకంటి ఆంజమ్మకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన లక్ష రూపాయలు చెక్కును ఆయన అందజేశారు. 24వ వార్డు పార్టీ అధ్యక్షులు ధర్మతేజ,25వ వార్డు అధ్యక్షులు లక్ష్మణ్ రాజు,24వ వార్డు మైనార్టీ జనరల్ సెక్రెటరీ అఫ్రోజ్ బాషా,తెలుగుదేశం నాయకులు రవికుమార్ శెట్టిలతో కలిసి లబ్ధిదారుకు ఈ చెక్కును అందంచి,వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ అనారోగ్యంతో వున్న కుటుం బాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడి ముఖ్యమంత్రి సహాయ నిది క్రింద ఆర్థిక సహాయం అందిస్తోందని గుర్తు చేశారు.పేద ప్రజలకు అందు బాటులో ఉండేది,ఆదుకునే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనే మాత్రమేనన్నారు. కావున ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు,మంత్రి నారాలోకేష్‌బాబు రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.

# మిట్స్ వర్శిటీలో అధునాతన సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణ పద్ధతులపై వర్కుషాప్

### – హాజరైన హిల్టి టెక్నాలజీస్ కంపెనీ టెక్నికల్ ఇంజనీర్ పి.కార్తీక్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగము వారు మిట్స్ అల్యూమిని వెలోర్ అసోసియేషన్ మరియు ఆమెరికన్ సొసైటీ సివిల్ ఇంజనీర్స్ (ఏ.ఎస్.సి.ఈ) మిట్స్ స్టూడెంట్స్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో అధునాతన సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణ పద్ధతులపై మూడు రోజుల అవగాహనా వర్కుషాపును సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూణేకి చెందిన హిల్టి టెక్నాలజీస్ కంపెనీలో టెక్నికల్ ఇంజనీరుగా పనిచేస్తున్న కళాశాల పూర్వ విద్యార్థి పి.కార్తీక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞాన రంగంలో సివిల్ ఇంజనీరింగ్ యొక్క పాత్ర ఎనలేనిదని,మౌలిక సదుపాయాల అభివ ృద్ధికి,శాస్త్రీయంగా రూపకల్పన చేయబడిన నిర్మాణాలు,వంతెనలు,రహదారులు,నీటి పారుదల వ్యవస్థలు,పట్టణ ప్రణాళిక – ఇవన్నీ సివిల్ ఇంజనీరింగ్ రంగానికి చెందిన వన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సివిల్ ఇంజనీర్లు భవిష్యత్తు అవసరాలను తీర్చగల మౌలిక నిర్మాణాలను రూపొందిస్తు న్నారని,డిజిటల్ టెక్నాలజీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,బిల్డింగ్ ఇనార్మేషన్ మోడలింగ్ (బీఐఎం) వంటి నూతన సాంకేతికతలు సివిల్ ఇంజనీరింగ్ రంగాన్ని మరింత సమర్ధవంతంగా మార్చాయన్నారు.ప్రస్తుత ఆధునిక నిర్మాణ రంగంలో హిల్టి ప్రోఫిస్ ఇంజినీరింగ్ సూట్ అనేది నిర్మాణ ఇంజినీర్ల కోసం రూపొందించబడిన ఆధునిక ఇంటర్నెట్ ఆధారిత కంప్యూటింగ్ సేవల సమాహార ఆధారిత సాఫ్ట్‌వేర్. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా నిర్మాణాలకు సంబం ధించిన బేస్ ప్లేట్లు మరియు స్టీల్ కనెక్షన్ల రూపకల్పన (డిజైన్) మరియు విశ్లేషణను సులభంగా ,ఖచ్చితంగా చేయవచ్చునన్నారు.ఇంటర్నెట్ ద్వారా ఎక్కడి నుండైనా ఉపయోగించుకునే సౌకర్యం ఉండటం వల్ల ఇంజినీర్లు తమ పనిని వేగంగా మరియు సమర్థవంతంగా పూర్తి చేయగలుగుతున్నారు. నిర్మాణ భద్రతను పెంపొందించడంలో,డిజైన్ లోపాలను తగ్గించడంలో హిల్టి ప్రోఫిస్ ఇంజినీరింగ్ సూట్ కీలక పాత్ర పోషిస్తుంది.ఈ సాఫ్ట్‌వేర్ ఆధునిక నిర్మాణ అవసరాలకు అనుగుణంగా ఇంజినీర్లకు నమ్మకమైన డిజైన్ పరిష్కారాలను అందిస్తుందని తెలిపారు.విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగం మీదే ఆధారపడకుండా నిర్మాణ రంగంలోని ఉద్యోగాలలో కూడా రాణించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎన్.విజయ్‌కుమార్,డీన్-స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ దీపాంకర్ రాయ్,అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్‌డాక్టర్ జి.నాగాశ్వేత,కో-ఆర్డినేటర్ కె.అనిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అంకెలు లేని ప్రపంచాన్ని ఊహించలేం



**కలకడ, మేజర్ న్యూస్:** జాతీయ గణిత దినోత్సవాన్ని బాటవారిపల్లి ఉన్నత పాఠశాలలో వేడుకలు అటహాసంగా జరిగాయి. ఉదయం నుండి విద్యార్థులు ఉత్సాహంగా వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. తర్వాత జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, రామానుజన్ జీవిత విశేషాలు తెలియజేశారు. ఉపాధ్యాయులు శ్రీరాముల నాయుడు, మధుసూదన్,ఆంజనేయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనివివిధకార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేకఅత్యధికవిచ్చేసిన కలకడ వాస్తువులు శ్రీ బాబు నాయుడు పాఠశాలలో గణిత విభాగానికి 10,000 రూపాయలు విరాళాన్ని ప్రకటించడం జరిగింది. వివిధ పోటీలలో పాల్గొని విజేత లైన విద్యార్థులకు బహుమతులు లైన ప్రధానం చేయడం జరిగింది. సమావేశంలో విద్యార్థుల ప్రదర్శించిన పిరమిడ్ అందరినిఅలరించింది.కార్యక్రమంలోవిద్యార్థులుఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కువైట్‌లో మృతి చెందిన శిరీష కుటుంబానికి ఆర్థిక సహాయం

### ఆర్థిక సహాయం చేసిన కువైట్ ప్రవాసాంధ్రులకు అభినందనలు తెలియజేసిన సీఐ కృష్ణం రాజు నాయక్



**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ ;** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలానికి చెందిన శిరీష అనే వివాహిత ఇటీవలే కువైట్ నందు మృతి చెందింది.ఆమె కుటుంబానికి కువైట్‌లో ఉన్నటువంటి ప్రవాసాంధ్రులు తో పాటు లక్కిరెడ్డిపల్లి సీఐ కృష్ణం రాజు నాయక్ లు రూ. 2,10,000 లు నగదును ఆమె కుటుంబ సభ్యులకు లక్కిరెడ్డి పల్లి సీఐ అందజేశారు.ఆ నగదును పాప పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసుకోవాలని సూచించారు.ముందుకు వచ్చి ఆమె కుటుంబానికిఅండగానిల్చిన ప్రతిఒక్కరికిప్రత్యేకఅభినందనలు తెలియజేశారు. జీవనోపాధికోసంవెళ్లినతమభార్యనుకోల్పోయినప్పటికీతమ కుటుంబానికి బాసటగానిలిచినప్రతి ఒకరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉజ్వల యోజన పథకం కింద ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు

### మండల టిడిపి అధ్యక్షులు గాలివీటీ సురేంద్ర రెడ్డి

**రామాపురం, మేజర్‌న్యూస్;** మండలంలోని నీలకంఠరావుపేట గ్రామపంచాయతీలో ఉచిత గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది మండల అధ్యక్షులు గాలివీటి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఆ రోజులలో అంటే ప్రతి ఇంట్లోఉంటుంది.కట్టెలపొయ్యి మీద వంట వండుతూ మహిళలు అనారోగ్యం పాలవుతున్నారని గ్రహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలాగే మనమంత్రిరాంప్రసాద్‌రెడ్డిఉచితంగాగ్యాస్ కనెక్షన్లను ఇచ్చేలా తీసుకుంటున్నారనిఉజ్వలయోజన పథకం ప్రారంభం ఈ పథకం ఒక చరిత్ర పథకమే ఉజ్వలయోజనపథకంఅనిఅన్నారుకార్యక్రమంలో మండల టిడిపినీలకంఠరావుపేట ఉప సర్పంచ్ మహబూబ్ బాషా, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ చింత పిచ్చల రామకృష్ణ గౌడ్ , నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## ఆపర్ణ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటాం

– వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ భరోసా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భర్త అకాల మృతితో పుట్టెడు దుఃఖంతో వున్న వైసిపి మహిళ టౌన్ అధ్యక్షురాలు ఎ.అపర్ణను మదనపల్లె వైసిపి సమన్వయకర్తనిసార్‌అహ్మద్‌పరామర్శించి,సొంత అన్నలాగా ఓదార్చి ధైర్యం చెప్పారు. అపర్ణ భర్త ఆదోని వెంకటరమణ రెండు రోజుల క్రితం అకాల మరణం చెందారు.మాజీ టమోటా మార్కెట్ డైరెక్టర్,వైసిపి మహిళ టౌన్ అధ్యక్షురాలు అపర్ణ వైసిపికి నమ్మకమైన నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అపర్ణ భర్త అకాల మరణం గురించి తెలిసిన వెంటనే నిసార్ అహ్మద్ వారి స్వగృహానికి వెళ్ళి అపర్ణ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.పార్టీ అన్నివిధాలా అండగా వుంటుందని భరోసానిచ్చారు.పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో నాయకులు,కార్యకర్తలకు ఆపద వేళల్లో అండగా ఉంటామని స్పష్టం చేశారు.నిసార్ అహ్మద్ వెంట కో–ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డి, ఎవైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వంలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మహనీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ భారత గణిత శాస్త్రానికి విశ్వవ్యాప్త ఖ్యాతిని తీసుకువచ్చిన మహనీయుడు శ్రీనివాస రామానుజన్ అని తెలిపారు.అంకెల పట్ల ఆయనకు ఉన్న అపారమైన ఆసక్తి,పరిశోధనాత్మక దృక్పథంనేటివిద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం విద్యార్థులు రామానుజన్ జీవిత చరిత్ర,గణిత శాస్త్రానికి ఆయన చేసిన విశిష్ట సేవలపై ప్రసంగాలు చేశారు.విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి పెంపొందించే ఉద్దేశంతో క్విజ్ పోటీలు,వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, విభాగాధిపతులు,అధ్యాపకులు,ఎన్.ఎస్.ఎస్ యూనిట్ సభ్యులు మరియు పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆయా పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కవిత ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిన్న వయస్సులోనే గొప్ప గొప్ప సిద్ధాంతాలను కనుగొని దేశ విదేశాలలో భారత ఖ్యాతిని నిలిపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనంతరం విద్యార్థులచే చిత్రలేఖనం తదితర కార్యక్రమాలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విచ్చలవిడిగా విద్యుత్ అంతరాయం

### ఎప్పుడు పడితే అప్పుడు కరెంట్ కట్ ఎప్పుడు వస్తుందో తెలియదు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** విద్యుత్ శాఖలో కోతల బెడద ఎక్కువైంది. నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందించాలన్న లక్ష్యం ప్రభుత్వా నీ ది అయితే సంబంధిత శాఖ వారికి మాత్రం కరెంట్ కట్ చేసే విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న మాటలు ప్రజల నోట తూటాలుల వస్తున్నాయి. అది ఎక్కడో కాదు చిట్వేలి మండలంలో ఇటు మధ్యకాలంలో విద్యుత్ సరఫరా లోపాలను సరి చేసుకోవలసిన ఆ శాఖ అధికారులు వారి నిర్లక్ష్యానికి మారుపేరుగా మారింది. సబ్స్టేషన్ల మరమ్మత్తుల నిమిత్తం రెండవ శనివారం, ఉండదు. నాలుగవ శనివారం, విద్యుత్‌కి అంతరాయం అని ప్రకటనలు ఇస్తున్న ఆ శాఖ అధికారులు ముందస్తు సమాచారంతో ప్రజలు జాగ్రత్త పడేవారు. ఇటు మధ్యకాలంలో ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరా ఆగిపోతుంది. ఎవరైనా ఏమని అడిగితే మెయింటెనెన్స్ చేస్తున్నామని చేతులు దులుపుకుంటున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి నూతన స్తంభాలు ఏర్పాటు చేస్తున్న చోటు అయితే మధ్యాహ్నం 12 గంటలకు కరెంటు పోతే సాయంత్రం ఎప్పుడొస్తాదో అని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీసం చిట్వేలి సబ్ స్టేషన్ నుండి వినియోగదారులకు వచ్చే విద్యుత్ సరఫరా ఒక్కసారి ఉన్నత స్థాయి అధికారులు ఆ సబ్ స్టేషన్‌ను చూస్తే అక్కడి దుస్థితి అర్థమవుతుందని వినియోగదారులు అంటున్నారు. విద్యుత్ బకాయిలు చెల్లించకపోతే వారి ఊపిరి తీసిన బకాయిలు కట్టిస్తారు. కానీ ఇటు మధ్య కాలంలో ఎందుకు విద్యుత్ సరఫరా లోపం ఎక్కడ ఉంది అన్న ప్రశ్నకు సమాధానం చెప్పే వారే ఆ శాఖలో లేకపోయారని చిట్వేలి మండల వినియోగదారులు వాపోతున్నారు. దీనికి ముఖ్య కారణం చిట్వేలి మండల ఆ శాఖకు సంబంధించిన అధికారి ఇక్కడ నివాసం లేరు. ఆయన రాజంపేట ,నుండి ప్రతిరోజు వచ్చిపోతూ విధులు నిర్వహిస్తారు. మరో డివిజనల్ స్థాయి అధికారి కనీసం రెండు నెలలకు ఒకసారి అయినా చిట్వేలు సబ్‌స్టేషన్ లో కూర్చున్న దాఖలాలు కనపడటం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పోనీ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వారికి ఫోన్ చేస్తే మాది ఏముంది సారు కట్ చేయమన్నారు. మేము కట్ చేస్తున్నామని వినియోగదారులకు ఫోన్లో సమాధానం ఇస్తున్నారు. ఇక రెండు రోజుల్లో విద్యుత్ శాఖ జిల్లా అధికారి చిట్వేలికి వస్తున్నారు. అని తెలవగానే ఇక్కడున్న విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సార్లు హడావిడి చేస్తున్నారన్న విమర్శలు గొప్పుమంటున్నాయి. వేచి చూద్దాం పెద్ద సారు వచ్చే తలకి ఈ చిన్న సార్లు ఏమి చేసి పెడతారు చూద్దామని వినియోగదారులు అంటున్నారు.

## టిడిపి సీనియర్ కార్యకర్తను పరామర్శించిన అమరేశ్వర రాజు



**వీరబల్లి,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం ఈడిగ పల్లె టిడిపి సీనియర్ కార్యకర్త కి గుండె ఆపరేషన్ జరిగి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న లక్ష్మీదేవిని వీరబల్లి సింగిల్ విండో ప్రెసిడెంట్ అమరేశ్వర రాజు పరామర్శించి ఆమెకు ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని ఇచ్చి అక్కడ టిడిపి పార్టీ నాయకులతో సమస్యలు చర్చించి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట ఐ టిడిపి జనరల్ సెక్రెటరీ సాయి రాజు రాయచోటి వీర నాగయ్య, మహమ్మద్ రఫీ, చమర్తి ప్రసాద్ రాజు, పెయింటర్ బుజ్జిబాబు, నాగయ్య, టిడిపి సీనియర్ నాయకులు, వీరబల్లి రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, చనగాని శ్రీను, టిఎన్ఎస్ఎఫ్ వినయ్ కుమార్ గౌడ్‌తదితరులుకూటమినాయకులు పాలుగొన్నారు.

# చెట్లను నిర్దాక్షిణంగా తొలగిస్తున్న విద్యుత్ కాంట్రాక్టర్

### వాటర్ షెడ్డు నిధులతో నాటిన చెట్లు



**చిట్వేలి, మేజర్ న్యూస్ ;** చెట్టు నీరు అన్న పదం గుర్తుకు రావాలన్న అది ఒక తెలుగుదేశం పార్టీ కె సాధ్యమని చెట్టు నాటే కార్యక్రమంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గుర్తుకొస్తారు. అప్పటిలో ఆయన వాటర్ షెడ్డు నిధులు విడుదల చేసి రోడ్డు ఇరువైపులా చెట్లు నాటారు. అది ఎక్కడో కాదు చిట్వేలి మండలంలో మైల పల్లె పంచాయతీలో చోటు చేసుకున్న ఘటన. వాటర్ షెడ్ నిధులతో అప్పుడు నాటిన చెట్లు ఇప్పుడు భారీ వృక్షాలుగా అయ్యాయి రోడ్డు ఇరువైపులా పచ్చదనంతో కళకళలాడుతున్న చెట్లను విద్యుత్ కాంట్రాక్టర్లు నూతన స్తంభాలను నాటుతూ చెట్లను జెసిబి యంత్రంతో తునాతునకలు చేశారు. మైలపల్లి గ్రామం నుండి వైయస్ రాజారెడ్డి కాలనీకి వెళ్లే దారి పొడవున నాటిన చెట్ల దుస్థితి ఇలా ఏర్పడింది. వృక్ష ప్రేమికులు ఆ కాంట్రాక్టర్ చేసే పని చూసి చెట్టు కొమ్మలు ఎక్కడైనా అడ్డం ఉంటే కొమ్మలను తొలగించుకోవాలని అన్ని సంవత్సరాల ఏపుగా పెరిగిన చెట్లను నిర్దాక్షిణంగా ఇలా చేయడం కరెక్టేనా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులపై విద్యుత్ కాంట్రాక్టర్ చేస్తున్న చెట్ల తొలగింపు పనులపై చర్యలు చేపట్టి ఇకమీదట జరగకుండా చూడాలని నూతన విద్యుత్ కనెక్షన్లు స్తంభాలు పనులు జరుగున్నచో చోట చెట్లను తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నత స్థాయి అధికారులకు చిట్వేలి మండల వృక్ష ప్రేమికులు కోరుతున్నారు.



# జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నేడు మండల బంద్



**నందలూరు మేజర్ న్యూస్:** రాజంపేట ను జిల్లా కేంద్రం గా ప్రకటించాలి అని జరుగుతున్న నిరసనలో భాగంగా నేడు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బంద్ కు పిలుపు నిచ్చారు. ఈ మేరకు నందలూరు మండల నాయకులు నేడు జరిగే బంద్ కు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల కు వినతి పత్రం అందజేశారు.అన్నమయ్య జిల్లా కేంద్రం చేయాలని నేడు జరిగే బంద్ మద్దతు ఇవ్వాలని కోరడం కరిందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదం ను ఈ కూటమి ప్రభుత్వం సారి చేయాలని , జిల్లా గాఅన్ని వసతులు , వనరులు కల్గిన రాజంపేటకూ అన్యాయం చేయడం దారుణం అని వారు అన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, వ్యాపార సంస్థలు, ప్రజలు కలిసి అన్నమయ్య జిల్లా కేంద్రం కోసం నేడు ఉదయం 8 గంటలకు స్వచ్ఛందం గా పాల్గొని బంద్ ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. రానున్న మన పిల్లల భవిష్యత్తు కోసం జరిగే ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిన భాధ్యత మన అందరి పైన ఉందని జె ఎ సి నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం నకు బలంగా వినపడేలా అందరం ఒకే మాటగా ముందుకు పోవలసిన భాధ్యత మనపై ఉందని అన్నారు.మనప్రాంతం అభివృద్ధి జరగాలంటే జిల్లా కేంద్రంగా రాజంపేట ను ఏర్పరచ కోవాలిఅనితెలిపారు. ఈకార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కార్యదర్శి గురివి గారి వాసు, టిడిపి పార్టీ నాగిరెడ్డి పల్లి పంచాయతీ ఇన్చార్జి గంధం గంగాధర్, బిజెపి నాయకుడు జయకుమార్ రెడ్డి, హ్యూమన్ రైట్స్ మైనార్టీ జిల్లా నాయకులు జబీవుల్లా, నందలూరు ఉప సర్పంచ్ ఇబ్బు, జనసైనికులు పాల్గొన్నారు.

# రాయచోటి వద్దు కడప ముద్దు

**కడప కలెక్టరేట్‌కు ఒంటిమిట్టసిద్ధవటం జేఏసీల భారీ ర్యాలీ, వినతి పత్రం – గెజిట్‌పై అభ్యంతరాల వెల్లువ – ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తా – కడప కలెక్టర్**



**సిద్ధవటం, మేజర్‌న్యూస్;** ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో కలుపుతూ ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు వెల్లు వెత్తున్నాయి. ప్రభుత్వం సూచించినట్టుగా అభ్యంతరాలను జిల్లా కలెక్టర్‌కు తెలియజేయాలన్న ప్రక్రియలో భాగంగా, ఈ రెండు మండలాల జేఏసీలు సంయుక్తంగా సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి కడప కలెక్టరేట్‌కు చేరుకుని వినతిపత్రాలు సమర్పించాయి.గెజిట్ నోటిఫికేషన్‌కు ప్రజా స్పందనప్రభుత్వ నిర్ణయం వెలువడిన నాటి నుంచి ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల్లో ప్రజల్లో విస్తృత చర్చ కొనసాగుతోంది. చారిత్రకంగా, భౌగోళికంగా, పరిపాలనా పరంగా కడప జిల్లాతో ఉన్న అనుబంధాన్ని పరిగణనలోకి తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో రెండు మండలాల్లో ర్యాలీలు, రిలే నిరాహార దీక్షలు, నిరసనకార్యక్రమాలుకొనసాగుతున్నాయి.జేఏసీల ఏర్పాటు ఉద్యమానికి దిశఈ రెండు మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలనే లక్ష్యంతో ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల్లో జాయింట్ యాక్షన్ కమిటీలు (జేఏసీలు) ఏర్పడ్డాయి. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ ఉద్యమాన్ని శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లాలని జేఏసీలు నిర్ణయించాయి. ఇప్పటికే పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. గ్రామాల నుంచి కడప దాకా ప్రజల కదలికనేడు నిర్వహించిన ర్యాలీకి గ్రామగ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. కొందరు ట్రాక్టర్లపై, మరికొందరు బస్సులు, కార్లు, బైకులపై కడపకు చేరుకున్నారు. ఒకే లక్ష్యంతో తమ అభ్యంతరాలను అధికారికంగా తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రజలు ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టర్ కు సంయుక్త వినతిపత్రాలుకడప కలెక్టరేట్ వద్ద జేఏసీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు సంయుక్త వినతిపత్రాలు అందజేశారు. ఈ నిర్ణయం అమలైతే విద్య, వైద్యం, ఉపాధి, పరిపాలనా సేవల విషయంలో ప్రజలకు కలిగే ఇబ్బందులను వినతిపత్రాల్లో వివరించారు. ప్రజల అభిప్రాయాన్ని సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పాలిట "బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి వాసు మాట్లాడుతూ,‘ ‘ప్రభుత్వం గెజిట్‌లో అభ్యంతరాలు తెలపడానికి అవకా శం ఇచ్చింది. ఆ అవకాశాన్ని ప్రజలు పూర్తిగా వినియోగించుకుంటున్నారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిగణనలోకి తీసుకుంటుందన్న ఆశ ఉంది. ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశం ఇది. గత ప్రభుత్వం సమగ్ర అధ్యయనం లేకుండా జిల్లా ఏర్పాటు చేయడంతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాలను ముఖ్యమంత్రి గారికి వివరిస్తాను. అనుకూలంగా ఉండేలా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తా" అని తెలిపారు. సిద్ధవటం ఒంటిమిట్ట జేఏసీ నాయకులు మాట్లాడుతూ, "ఇది రాజకీయ అంశంగా కాకుండా ప్రజల సౌకర్యాల సమస్యగా చూడాలి. చరిత్ర, భౌగోళిక పరిస్థితులు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తుది నిర్ణయంతీసుకోవాలి.ప్రజలుశాంతియుతంగా తమ అభ్యంతరాలు తెలియ జేస్తుండటం ప్రజాస్వామ్యానికి మంచి ఉదాహరణ," అని వ్యాఖ్యానించారు. శాంతి యుతంగా సాగినఉద్యమంర్యాలీమొత్తం శాంతియుత వాతావరణంలో కొనసాగింది. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. ప్రజలుక్రమశిక్షణతోతమఅభిప్రాయాలను తెలియజేశారు. ఇది ప్రజాస్వామ్య పద్ధతిలో సాగుతున్న ఉద్యమమని జేఏసీ నేతలు పేర్కొ న్నారు. ప్రజల ఆశ సమగ్ర పునర్విచారణఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల ప్రజలు ప్రభుత్వం తమ అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, అన్ని కోణాల నుంచి అధ్యయనం చేసి తుది నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపే అంశం కావడంతో సమతుల్య నిర్ణయం అవసరమని వారు అభిప్రాయ పడుతున్నారు. కలెక్టర్‌హామీవినతిపత్రాలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ జేఏసీ ప్రతినిధులతో మాట్లాడారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, వారి అభిప్రాయాలను సమగ్రంగా నమోదు చేసి ప్రభుత్వానికి తెలియజేస్తానని కలెక్టర్ ఇరువురు జేఏసీలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు, విధివిధానాల ప్రకా రం ప్రజాభిప్రాయాన్ని పైస్థాయికి పంపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు, తెలుగుదేశం మండల పార్టీ మాజీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాషా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నర్సింహారెడ్డి, తదితరులు జేఏసీ నాయకులు విద్యార్థులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరిమండలం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో సోమవారం భారతీయ మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతిని పురస్కరించుకుని ‘జాతీయ గణిత దినోత్సవం’ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో విద్యార్థినులు రామానుజన్ జీవిత చరిత్ర, ఆయన చిన్ననాటి కష్టాలు, స్వయంకృషితో ప్రపంచ ప్రసిద్ధి చెందిన గణిత శాస్త్రవేత్తగా ఎదిగిన తీరు గురించి వివరించారు. అలాగే గణిత శాస్త్రంలో ఆయన చేసిన అద్భుత పరిశోధనలు, సంఖ్యా సిద్ధాంతం, అనంత శ్రేణులు, గణిత నమూనాలు, సూత్రాలపై



విద్యార్థినులు చేసిన ప్రసంగాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని ఎన్.జయమ్మ, సిద్ధార్థ హైస్కూల్ కరస్పాండెంట్ సుధానంద రెడ్డి మాటాడుతూ, గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ అందించిన సేవలు అపారమని అన్నారు. ఎటువంటి అధికారిక విద్య లేకపోయినా కేవలం ప్రతిభ, పట్టుదలతో గణిత ప్రపంచంలో చెరగని ముద్ర వేశారని తెలిపారు. రామానుజన్ జీవితం విద్యార్థులకు ఆదర్శమని, కష్టాలను జయించి లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమిస్తే గొప్ప విజయాలు సాధించవచ్చని వారు పేర్కొన్నారు. గణితాన్ని భయంగా కాక ఆసక్తితో నేర్చుకుంటే అది జీవితంలో ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గంగా మారుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా విద్యార్థినులు గణిత సంబంధిత నమూనాలు, చార్టులు ప్రదర్శించడంతో పాటు రామానుజన్ కనుగొన్న సూత్రాల ప్రాముఖ్యతను వివరిస్తూ నమూనాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు విద్యార్థినులను ప్రోత్సహిస్తూ గణితంపై ఆసక్తిని పెంపొందించేలా మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యా యులు తదితరఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలు పిపిపి విధానంలోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**– కోటి సంతకాలు అంటూ కోడిగీతలతో జనాన్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్న వైసిపి – ఇప్పటికే జనం చీదరించి కొట్టినా రాని మార్పు**

**వీరబల్లి,మేజర్‌న్యూస్ :** వైద్య కళాశాలలు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్వహించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుంటుండగా వైసిపి తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు విమర్శించారు. స్థానికంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నాయకులు కార్యకర్తలు కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కూడా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేసి 11 సీట్లకు పరిమితమై జనంచే చీ కొట్టించుకున్నారని చెప్పారు. అయినప్పటికీ వారి తీరు ఏమాత్రం



మారలేదని ఇలాగే ప్రవర్తిస్తే ప్రజలు రాబోయే రోజుల్లోమరింత గట్టిగా గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనేఉన్నాయిఅన్నారు. వైసిపి నేతలుప్రవరిస్తున్నతీరు ప్రజలు గమనిస్తున్నా రని,వాస్తవాలను గ్రహించే పరిస్థితుల్లో ఉన్న తెలుగు ప్రజలను ఏమాత్రం తప్పుదోవ పట్టించలేరని ఆయన తెలియజేశారు. పిపిపి పద్ధతిలోనే ప్రజలకు, వైద్య విద్యార్థులకుకూడాఎంతో ప్రయో జనకరంగా ఉంటుందని అన్నారు. ఎటువంటి నష్టం జరగదని అన్ని విధాలుగా ఆలోచించే ఈ నిర్ణయం ముఖ్యమంత్రిచంద్రబాబు తీసు కోవడం జరిగిందని అందుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు లభించిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు వీరబల్లి నరేంద్ర గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ పోరుమామిళ్ల చలపతి, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్ కృష్ణ యాదవ్, ఐ టి డి పి మండల కన్వీనర్ వెంకటరమణ, బీసీ నాయకులు విజయ్ భాస్కర్, వీరాంజనేయులు నాయుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి.వి.రావు ఆశయాలను కొనసాగించాలి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరులో మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి.రావు 20వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక మాల మహానాడు కార్యాలయంలో పి.వి.రావు చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలనుస్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుతుమ్మలధరణ్‌కుమార్‌మాట్లాడుతూ,డా.బి.ఆర్.అంబేడ్కర్ ఆశయాలనుఆచరణలోపెట్టిన పి.వి.రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాలమహానాడును బలోపేతం చేసి మాలల ఐక్యతకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. నేటి నాయకులుఆయనమార్గాన్నిఅనుసరించిసమాజఅభ్యున్నతికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు దుబ్బా శ్రీకాంత్, మాలమహానాడు సీనియర్ నాయకులు కె.మురగేష్, మండల సహాయ కార్యదర్శి అర్పింటి రెడ్డెప్ప, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తూరు చిరంజీవి పాల్గొన్నారు.

## పేకాట స్థావరాల పై పోలీసులు మెరుపు దాడి..

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం లో పేకాట స్థావరాలపై తంబళ్లపల్లె ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి సారథంలో దాడి చేశారు. పరస తోపు పంచాయితీ దాదం వడ్డిపల్లి సమీపంలోని బోడిగుట్ట సమీపంలో పేకాట ఆడుతుండగాఎస్సైతనసిబ్బందితో దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకోగా ఐదు మంది పరార్ అయ్యారు. నిందితుల పై కేసు నమోదు చేసి వారి నుండిరూ16,790సొమ్ము,నాలుగుమొబైల్‌ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు,స్వాధీనంచేసుకున్నారు.నిందితులనుకోర్టుకుహాజరు పరచ నున్నట్లు ఎస్ఐఉమామహేశ్వర్‌రెడ్డి విలేకరులకు తెలిపారు.ఈ దాడిలో ఏఎస్ఐ నజీర్ భాష,సిబ్బందిశివశంకర్‌రెడ్డి,వెంకటేష్,మహిళా పోలీస్ మంజుల పాల్గొన్నారు.

# కిక్కు కిక్కు ఎప్పుడైనా ఎక్కడైనా దొరుకుతుంది కిక్కు

– మద్యం షాపులు మూత వేసి ఉన్న మందు బాబులకు దొరుకుతున్న కిక్కు – ఏమి పట్టనట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ ;** బెల్టు షాపులను నియంత్రించాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుంది. వాటన్నిటికీ భిన్నంగా మద్యం ఉదయం ఐదు గంటల నుండే షాపులు తెరవక ముందే ఎక్కడపడితే అక్కడ చిట్వేలి మండలంలో మద్యం దర్శనమిస్తుంది. కూలి నాలికి పోయే వారికి కూలికి పోయే సమయానికే ముందుగా మద్యం వారి వద్దకే మోటార్ సైకిల్ ద్వారా సరఫరా అవుతుంది. వారికి ఎలా వచ్చింది ఏ మద్యం షాపు నుండి వెళుతుంది. అన్న వాటిపై చిట్వేలి మండలంలో సిండికేట్ అయిన మద్యం దుకాణాలు ఆడింది ఆట పాడింది పాటగా తయారయింది. సూర్యుడు ఉదయిస్తాడు అని అందరికీ తెలిసినా ఉదయించక ముందే ముందుగా మనకు కిక్కు ఎక్కాలి కదా అనుకున్న మందుబాబులకు ఎక్కడే కానీ లోటు లేకుండా మద్యం సరఫరా జరుగుతుందన్న తీరుపై విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇక మద్యం సంబంధిత శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్న విమర్శలు లేకపోలేదు. తెల్లారే తలకే మందు తాగే వారిని అది కూడా పబ్లిక్ ప్రదేశాల్లో కూర్చొని యదేచ్ఛగా తాగుతున్న మందు బాబులను ప్రశ్నిస్తే మాకేంటయ్యా ఫోను కొడితే ఎక్కడి కావాలంటే అక్కడ సరఫరా చేస్తున్నారు. కాకపోతే ఒక్క కోటర్ పై 50 రూపాయలు ఎక్కువ తీసుకుంటున్నారు. అంతేగా అని కిక్కెక్కితే చాలులేని మందుబాబులు లెక్క చేయని పరిస్థితి ఇదిలా ఉన్న చిట్వేలి మండలంలో ఉన్ననాలుగుమద్యంషాపులు సిండికేట్ అయ్యాయని అందరికీ తెలిసిన విషయమే అందులో ఒకటి నాగవరం, గ్రామానికి చేరుకుంది. మిగిలిన మూడు మద్యం దుకాణాలు చిట్వేలి లో ఉన్నాయి. సాయంత్రం పొద్దుపోతే బెల్టు షాపులకు మద్యం మూటల రూపంలో వెళుతుంది. ఇది సరఫరా అయ్యేందుకు ఆ శాఖలకు సంబంధించిన వారికి ముడుపులు అందుతు న్నాయి అన్న ఆరోపణలు లేకపోలేదు. మందుబాబులను కదిలిస్తే ఎవరు తెచ్చి ఇస్తున్నారు. ఎలా వస్తుంది అన్న విషయాలు బహిరంగంగా చెబుతున్నారు. కానీ పొద్దున్నే పనికి వెళ్లాలంటే చలికి కిక్ ఎక్కకపోతే పని చేయలేక పోతున్నాం అయ్యా అని నిస్సహాయంగా కూలి పనులు చేసుకునే వారు అంటున్నారు. ఎక్కడే గాని బెల్టుకు మద్యం వెళ్లలేదన్న మాట అధికారుల అబద్దాల మూటగా మారింది. ఎక్కడి దొంగలు అక్కడే గప్చిప్ అన్న విధంగా తయారయింది. రాను రాను చిట్వేలి మండలంలో మద్యం పల్లెల్లో కోకొల్లలుగా వెళుతున్న వాటిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విధానం ఇక్కడ కనపడుతుంది. ఇకనైనా ముడుపుల మత్తు వదిలి హెల్త్ షాపులను అరికట్టాలని చిట్వేలి మండలం ప్రజలు కోరుతున్నారు.

# నిజాయితీ చాటుకున్న టీటీడీ మేళం ఉద్యోగి కోటేశ్వరయ్య



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** తాళ్లపాక టీటీడీ దేవాలయాలలో మేళం ఉద్యోగిగా పని చేస్తున్న పందిళ్లపల్లి కోటేశ్వరయ్య కి సోమవారం మన్నూరు లో మొబైల్ ఫోన్ దొరికింది. దొరికిన మొబైల్ ఓనర్, ఆ మొబైల్ కు కాల్ చేయగా, తనే ఆ మొబైల్ ఓనర్ అని నిర్ధారణ చేసుకున్న తర్వాత ప్రముఖ న్యాయవాది, బీజేపీ నాయకులు తోట శ్రీనివాస్ ధీరజ్ ఆఫీసులో ఆ మొబైల్ ను తిరిగి ఆ ఓనర్ కి అప్పగించడం జరిగింది. కోటేశ్వరయ్య చూపిన నిజాయితీకి అందరూ అభినందనలు తెలిపారు.

## ఘనంగా బైలాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పాత ములకల చెరువుకు చెందిన పాలగిరి లక్ష్మిరెడ్డి తన పొలం వద్ద తంబళ్లపల్లి ములకలచెరువు రోడ్డు సమీపంలో బైలాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట వేదమంత్రాలతో మంగళ వాయిద్యాలతో సోమవారం విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హెూమాలు ఏర్పాటు చేసి ,శాంతి, ఆరోగ్యం ,పుత్ర సంతానం, వర్షాలకు,శత్రువిజయం,సకల ఐశ్వర్యాలకు, సంక్షేమం ,భూత పీత శాంతి ,తదితర హెూమాన్ని నిర్మించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేద పండితులు నాగరాజు స్వామి మరియు పాలగిరి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**రామాపురం, మేజర్ న్యూస్;** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నాడు జాతీయ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఈ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయనతో పాటు అధ్యాపకులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, 1887లో తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించిన శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను గుర్తించి ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. రామానుజన్‌ను "అనంతాన్ని తెలిసిన వ్యక్తి"గా ప్రపంచం గుర్తిస్తోందని పేర్కొన్నారు.పేద కుటుంబంలో జన్మించినప్పటికీ త్రికోణమితి, ప్రధాన సంఖ్యలు, జ్యామితి వంటి అంశాల్లో విశేషమైన పరిశోధనలు చేసి భావితరాలకు అమూల్యమైన విద్యా సంపదను అందించారని కొనియాడారు. చదువుకు పేదరికం అడ్డుకాదని ఆయన జీవితం స్పష్టంగా నిరూపించి ందన్నారు.గణితంపై పట్టు సాధిస్తే ఉద్యోగ అవకాశాలు మరింత సులభతరమవుతాయని పేర్కొంటూ, విద్యార్థులు నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణలను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా గణిత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపికలు ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ, సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కలిచెర్ల ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** మండలంలోని కలిచెర్ల తెలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గణిత నమూనాలు ప్రదర్శన ద్వారా ప్రారంభించడం జరిగింది.ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు గణిత దినోత్సవ సందర్భంగా క్విజ్ పోటీ నిర్వహించడం జరిగింది.శ్రీనివాస్ రామానుజన్ గురించి వ్యాసరచన,వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాదాపు 80 గణిత నమూనాలు,చిత్రపటాలు,విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు జె.సురేష్ కుమార్,డి.రెడ్డిశేఖర్ రెడ్డి మరియు బి.శశికళలు మాట్లాడుతూ రామానుజన్ నెంబర్ 1729 యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన కృషి గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# టి.కమ్మపల్లి స్కూల్ లో విద్యార్థులకు బహుమతులు అందజేత

– పాల్గొన్న ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలంలోని టి.కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నేషనల్ మ్యాథమెటిక్స్ డేని విద్యార్థిని, విద్యార్థులతో కలిసి నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఉత్సాహంగా గణిత శాస్త్రానికి సంబంధించిన అంశాలను, చాప్టర్ వారీగా ఎంచుకొని పోటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఏంచుకున్నటువంటి అంశాలను చార్ట్ రూపంలో చిత్రీకరించి వాటిని ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. మండల టిడిపి ఇన్చార్జ్ చంద్రశేఖర్ నాయుడు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులు చదివి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు అలాగే కమ్మపల్లి గ్రామానికి మరియు చదువుకున్న స్కూల్‌కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ తమ విద్యార్థులు సాంస్కృతిక, సైన్స్ ఫెయిర్ వంటి పోటి కార్యక్రమంలో మండల జిల్లాస్థాయిలో బాగా రాణించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాగించాలని విద్యార్థులను కోరారు. స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల పనితీరు, వసతులు మరియు విద్యార్థుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ బడుల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని అందుకు అనుకూలంగా రాబోవు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఉపాధ్యాయులు విద్యార్థులను పాల్గొని విజయవంతం చేశారు.

# పార్టీ బలోపేతం కోసం కృషిచేయండి



**రామాపురం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్రఐటీవిద్యాశాఖమంత్రినారా లోకేష్ సూచించినట్లుఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి జి నాగేందర్ నాయుడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్‌ని(22-12-2025) సోమవారం సాయంత్రం, హైదరాబాదు నగరంలోని జూబ్లీహిల్స్ లో వారి నివాసంలోఐటీడీపి రాష్ట్రకార్యనిర్వాహకకార్యదర్శి జి. నాగేంద్ర నాయుడు మర్యాదపూర్వకంగా, గౌరవప్రదంగా కలిశారు.ఈ సందర్భంగాపార్టీసంస్థాగతబలోపేతం, ఐటీడీపి కార్యకలాపాలవిస్తరణతోపాటురానున్నరోజుల్లో చేపట్టాల్సినకార్యాచరణపై చర్చించారనీ ఆయన తెలిపారు

# ఆటో ప్రమాదంలో మహిళ మృతి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. చియ్యవరం ముత్త రాచపల్లి నుండి కోడూరుకు మనవడు, కోడలితో కలిసి ఆటోలో వస్తున్న అంకమ్మ (45) అనే మహిళ, వడ్డిపల్లి వద్ద ఆటో అదుపుతప్పి కిందపడటంతో మృతి చెందిందని స్థానికులు తెలిపారు. అనారోగ్యంతో ఉన్న మనవడిని ఆసుపత్రికి తరలిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. అదృష్టవశాత్తు మనవడు కోడలు సురక్షితంగా బయటపడ్డారు.మనవడి కోసం హాస్పిటల్ కు వెళుతున్న సమయంలో ఆటో అదుపు తప్పి ఆటో క్రింద పడి తీవ్రంగా గాయాలయ్యాయి.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని నిర్ధారణ చేసారు.

# ఒంటిమిట్ట గుంటి గారి పల్లిలో మహిళ దారుణ హత్య



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట: మండల పరిధిలోని గుంటికాడిపల్లి గ్రామంలో ఆదివారం ఓ మహిళ దారుణ హత్యకు గురి అయ్యింది. డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు.. రాజంపేటకు చెందిన యానాది వెంకటరమణ, ఆతని భార్య గత నాలుగు రోజు కిందట గుంటికాడిపల్లి గ్రామంలోని వెంకట సుబ్బారెడ్డి మామిడి తోటలో కాపలా ఉంటామని వచ్చి, అక్కడ గుడిసెలో నివాసం ఉన్నారు. అయితే ఆదివారం ఉదయం 11 గంటలకు మామిడి తోట యజమానులు వారి కోసం వెళ్లి చూడగా అక్కడ యానాది వెంకట రమణ భార్య వివస్త్ర అయ్యి. ఒంటిమీద కమిలి పోయిన గాయాలతో చనిపోయి ఉంది. ఆమె భర్త వెంకటరమణ పరారి అయ్యాడు. దీంతో కంగారు పండిన మామిడి తోట యజమానులు ఒంటిమిట్ట పోలీసులకు సమాచారం అందించారు.విషయంతెలుసుకున్న సీఐ నరసింహా రాజు, ఒంటిమిట్ట ఎస్ఐ శ్రీనివాసులు, సిద్ధవటం ఎస్ఐ రఫీ ఘటనా స్థలానికి చేరుకుని హత్యకు గురైన వెంకటరమణ భార్య ను పరిశీలించారు. కాసేపటికి సమాచారాన్ని కడప డిఎస్పీ వెంకటేశ్వర్లకు అందించడంతో ఆయన అక్కడికి చేరుకుని, డాగ్ స్క్వాడ్ ను రప్పించి చుట్టు పక్కల ప్రదేశాలనుపరిశీలించారు.మృతురాలి పేరు, వివరాలు తెలియాల్సి ఉందని డీఎస్పీ తెలిపారు. వీఆర్వో శ్రీనివాసులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.





# మదనపల్లె పట్టణంలో ట్రాఫిక్ కష్టాలకు విముక్తి కలిగించాలి

– మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరుకి బీవైఎస్ పునీత్ వినతి



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** మదనపల్లె పట్టణంలో ట్రాఫిక్ కష్టాలకు విముక్తి కలిగించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్ కుమార్‌కి బహుజన యువసేన వినతిపత్రం అందజేశారు.మదనపల్లె పట్టణంలో రోజురోజుకూ పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని,రోడ్ల విస్తరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బహుజన యువసేన (బీవైఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ మరియు కమిషనర్ సంపత్ కుమారుని కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ మదనపల్లె ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మదనపల్లె మున్సిపాలిటీ ఏర్పడిన తొలినాళ్లలో అంటే సుమారు 60 ఏళ్ల క్రితం నాటి జనాభాకు అనుగుణంగా అప్పటి రోడ్లు నిర్మించబడ్డాయన్నారు.కానీ నేడు జనాభా మరియు వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగినా రోడ్లు మాత్రం అలాగే ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆర్ అండ్ బి స్థలాలను కొందరు అక్రమంగా ఆక్రమించుకోవడం వల్ల రహదారులు మరింత ఇరుకుగా మారాయన్నారు.దీనివల్ల ట్రాఫిక్ గంటల కొద్దీ నిలిచిపోతోందని,ఆక్రమణలను తొలగించాలని గతంలో పలుమార్లు ఆర్ అండ్ బి మరియు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. చివరకు ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) ఆక్రమణలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు లేఖ రాశారు.అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు.మదనపల్లె ఇప్పుడు జిల్లా కేంద్రంగా మారిన నేపథ్యంలో రాబోయే రోజుల్లో వాహనాల రద్దీ ఇంకా పెరుగుతుంది.ఇప్పటికైనా స్పందించకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందన్నారు.ముఖ్యంగా వృద్ధులు, పాఠశాలకు వెళ్లే చిన్న పిల్లలు మరియు మహిళలు ఈ ట్రాఫిక్ నరకంలో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కాబట్టి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి,ఆక్రమణలను తొలగించి,రోడ్ల విస్తరణ పనులుచేపట్టాలనిపునీత్‌కుమార్‌డిమాండ్ చేశారు.

# మతసామరస్యానికి మరో అడుగు జగడంపల్లిలో మదరస నిర్మాణం

ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :**
రైల్వే కోడూరులో టీడీపీ ఇంచార్జి కుడా చైర్మన్ ముక్కా రూపా నంద రెడ్డి సతీమణి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముక్కా వరలక్ష్మి ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ తరఫున మదరస భవన పనులకు శ్రీకారం చుట్టారు.ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్స్ తరఫున ఎంత ఖర్చైనా భవనం పూర్తి చేస్తాం: మాట నిలబెట్టుకుని ముక్కా వరలక్ష్మి పనులు ప్రారంభించారు.స్థానిక పట్టణం జగడం పల్లిలో నివసిస్తున్న ముస్లిం సోదరులు తమ మహిళలు, పిల్లలు చదువుకునేందుకు మదరస అవసరం ఉందని ఇటీవల ముక్కా వరలక్ష్మి ని కోరగా వెంటనే స్పందించిన ఆమె ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా నూతన మదరస నిర్మాణాన్ని చేపడతామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం రైల్వే కోడూరు పట్టణం చేరుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డిసతీమణి ముక్కా వరలక్ష్మి స్వయంగా పనులను ప్రారంభించి మదరస నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మదరస నిర్మాణాన్ని పూర్తిగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడతామని తెలిపారు. మహిళలు, పిల్లలువిద్యావంతులు కావాలన్నదే తమ లక్ష్యమని, మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. మదరస నిర్మాణానికి సంబంధించి ఇంకా ఏవైనా అవసరాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని, అవసరమైన అన్ని పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.గ్రామ పెద్దలు, స్థానికులు ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ, తమ గ్రామంలో విద్యాభివృద్ధికి చేస్తున్న ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జయచంద్ర ,మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగంతో పాటు మైనార్టీ నాయకులు మైనార్టీ మహిళలు కూటమి నేతలు,గ్రామస్తులు, ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతుల్లో కొనసాగించాలి



**రామాపురం, మేజర్న్యూస్;** రాయచోటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడానికి వ్యతిరేకిస్తున్నామని కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందని పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్లో ఆమోదించిందని ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమీ లేదని సగటు వేతనం 240కి తగ్గించిందని గత యూపీఏ ప్రభుత్వంలో చట్టాన్ని తెచ్చినప్పుడు కేంద్రం 90% నిధులు రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే మోడీ ప్రభుత్వం రాష్ట్రాలు మీద భారం పెంచే విధంగా అడుగులు వేస్తుందని ఈ చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా ప్రజలు మేధావులు పౌర సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం తెలిపారని కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, అనంతరం తాసిల్దార్ నరసింహ కుమార్ కువినతి పత్రం సమర్పించారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి కోటేశ్వరరావు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కే ఓబులేసు, సురేంద్ర, ఆంజనేయులు, వరదయ్య పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

– ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ రెడ్డి శేఖర్



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** శ్రీనివాస రామానుజన్ 20వ శతాబ్దపు ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తలలో ఒకరు.తన అసాధారణ ప్రతిభ ప్రతిభతో గణితంలో అనేక కొత్త సిద్ధాంతాలను కనుగొన్నాడు.డిసెంబర్ 22, 1887న తమిళనాడులోని ఈరోడ్‌లో పేద బ్రాహ్మణ కుటుంబంలో కోమలమ్మాళ్ మరియు శ్రీనివాస అయ్యంగార్ దంపతులకు జన్మించిన రామానుజన్,గణిత మేధావిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు .ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది.ఏపీఎంఎస్ బి.కోతకోటలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.విద్యార్థులు వివిధ గణిత నమూనాలు, త్రికోణమితి పట్టికలు,రేఖాగణిత ఆకారాలు,సూత్రాలు మరియు మరిన్నింటిని ప్రదర్శించారు.గణిత ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం విద్యార్థులలో గణితంపై ఆసక్తి మరియు సృజనాత్మకతను రేకెత్తించింది.ఈ వేడుక గణితం యొక్క ప్రాముఖ్యతను విజయవంతంగా హైలైట్ చేసింది.ఎంఈఓ రెడ్డి శేఖర్,శ్రీనివాసులు నాయక్ ప్రిన్సిపాల్ గణిత అధ్యాపకులు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

– ముఖ్యఅతిథిగా హాజరైన డీజిఎం కొండలరావు





**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** పట్టణంలో స్థానిక నారాయణ పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీజిఎం కొండలరావు గణితం యొక్క విశిష్టతను మరియు శ్రీనివాస రామానుజన్ సేవల గురించి పిల్లలకి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో గణితానికి సంబంధించి వివిధ పోటీలను విద్యార్థులకు నిర్వహించగా ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.ఉపాధ్యాయులు బోధించే సమయంలో పాఠాలను అవగాహన చేసుకుంటే గణితం చాలా సులభమన్నారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం ఫణి కుమార్,ఆర్ఐ ఆంజనేయులు,ప్రిన్సిపాల్ ప్రభాకర్,కో– ఆర్డినేటర్ జ్యోతి,ఉపాధ్యాయలు విద్యార్థులు పాల్గొన్నారు.